بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ　　نَحْمَدُهٗ وَنُصَلِّى عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ　　وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

## Summary of Friday Sermon Huzur-e-Anwar 17.06.2016 (Telugu)

**అల్లాహ్ తఆలా కృపానుసారము రమజాన్‌లో అధికులకు మస్జిద్ వైపు శ్రద్ధ యున్నది, సామూహిక నమాజ్ చదివే వైపు కూడ శ్రద్ధ గలదు. దీనికి తోడు నవాఫిల్ సలుపే వైపు కూడ శ్రద్ధ యుండవలెను. ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యతనిచ్చు, దైవ సామీప్యము పొందుటకు గల దుఆలను ప్రాధాన్యతతో చేయవలెను. మొదటి దుఆలు ఆవే. ఇతర దుఆలు ప్రాపంచికమైనవి, వాటిని తరువాత చేయవలెను. అప్పుడు మన ప్రాపంచిక అవసరాల దుఆలను అల్లాహ్ తఆలా స్వయముగా పూర్తి చేయును.**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 17.06.2016 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఈ క్రింది సూక్తిని పఠించిరి.

وَاِذَا سَاَلَكَ عِبَادِىْ عَنِّىْ فَاِنِّىْ قَرِيْبٌ ؕ اُجِيْبُ دَعْوَةَ الدَّاعِ اِذَا دَعَانِ ۙ فَلْيَسْتَجِيْبُوْا لِىْ وَلْيُؤْمِنُوْا بِىْ لَعَلَّهُمْ يَرْشُدُوْنَ

(అల్‌బఖరహ్ : 184) అనగా నన్ను గూర్చి నా దాసులు నిన్ను ప్రశ్నించినప్పుడు నిశ్చయముగా నేను సమీపముననే యుందును. నన్ను పిలుచుచు ప్రార్థించువాని ప్రార్థనకు నేను సమాధానమిత్తును. కనుక వారు సన్మార్గమునవలంభించుటకు సావధానులై నా ఆదేశమును వినవలయును. నా యందు విశ్వాసముంచవలయును.

ఉపవాసముయుండుట, దాని నియమ నిబంధనలు, దాని గురించి గల ఆదేశముల మధ్య ఈ సూక్తిని పెట్టి రమజాన్ – దుఆల ఆమోదము వైపు మనకు ప్రత్యేక శ్రద్ధ కలిగించబడినది. ఈ సంబంధము గురించి హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజియల్లాహు తఆలా అన్‌హు ఇట్లనిరి. నిష్టాపరతను నేర్చుకొనుటకు ఉపవాసము కారణమైనట్లే దైవ సామీప్యము పొందుటకు కూడ కారణమగును. రమజాన్‌ను నిష్టాపరతను నేర్చుకొను, ధర్మబద్ధమైన జీవితము గడుపుటకు, దైవ సామీప్యము పొందుటకు సాధనముగా చేయనిదే రమజాన్ మాసము కేవలము దుఆల ఆమోదమునకు కారణము కాజాలదు. ఈ స్థితి ఏర్పడినప్పుడు అల్లాహ్ తఆలాతో ఏర్పడిన సంబంధము రమజాన్ వరకు మాత్రమే పరిమితముండక శాశ్వత మార్పు గల ప్రభావములు వ్యక్తమగును. నేను సమీపములోనే యున్నానను విషయమే అల్లాహ్ తఆలా ఈ సూక్తిలో తెలిపెను. షైతాన్ బంధించబడును, అల్లాహ్ తఆలా దగ్గరకు వచ్చునని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిరి. కాని ఎవరికి దగ్గరగును. అల్లాహ్ తఆలా సామీప్యమును ఊహించుచున్న లేదా ఊహించదలచిన వారికి, ఇందుకు అల్లాహ్ తఆలా మాటలను పాటించిన వారికి దగ్గరగును. అల్లాహ్ తఆలా ఆదేశము فَلْيَسْتَجِيْبُوْا لِىْ ను పాటించుటకు ప్రయత్నింతురు. అల్లాహ్ తఆలా ఆదేశములను తెలుసుకొందురు. వాటిని ఆచరించుటకు హాజరమైని అందురు. అల్లాహ్ తఆలా సర్వశక్తిమంతుడని, నేను అతని ఈ ఆదేశములను పాటించుచు అతనికే ప్రత్యేకమై అడిగినచో అతడు నా విన్నపమును వినునని నమ్ముదురు, విశ్వసింతురు.

మేము దుఆ చేయుచున్నాము కాని ఆమోదించబడడం లేదనే వారు ఎంత వరకు అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించుచున్నారో ? పరిశీలించుకోవలెను. మనము ఆచరించనిచో, మన విశ్వాసము కేవలము సంప్రదాయము వరకు పరిమితమైనచో మేము అల్లాహ్ తఆలాను పిలిచినాము కాని మా దుఆలు ఆమోదించబడడం లేదనుట పొరపాటగును. దుఆ ఆమోదము అల్లాహ్ తఆలా ఎటువంటి నియమములు పెట్టినాడో తెలుపుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. అల్లాహ్ తఆలా మొదటి విషయమును ఇట్లు తెలిపెను. నేను ప్రజల మాటను

వినేటట్లు నిష్టాపరత, దైవ భీతి స్థితిని కలిగించుకోవలెను. నిష్టాపరత కలిగి, అల్లాహ్ తఆలాతో భయపడినచో, దైవ భీతి యున్నచో అల్లాహ్ తఆలా మాటను వినును. రెండవ విషయమేమనగా నన్ను విశ్వసించవలెను. ఎటువంటి విశ్వాసము ? అల్లాహ్ తఆలా యున్నాడు. సర్వ శక్తులు గల, నిర్ణాయాధికారి. పరోక్ష విశ్వాసము యుండవలెను. అప్పుడు అల్లాహ్ తఆలా తరపున జ్ఞానము కూడ లభించును. తద్వారా అల్లాహ్ తఆలా ఉనికి, అతను సర్వ శక్తులకు యజమాని, దుఆలకు అతడు సమాధానమిచ్చు అనుభవము కూడ కలుగును. మానవుడు మొదట తన విశ్వాసమును దృఢపరచుకోవలెను, అప్పుడు అల్లాహ్ తఆలా అడుగు ముందుకు వేయును. అనంతరం సాక్ష్యము కూడ లభించును. దుఆల ఆమోద నియమములు, దాని సూత్రముల తత్వజ్ఞానము మొ॥ విషయములను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనేక సందర్భములలో విస్తృతముగా వివరించిరి.

వారిట్లనిరి. కర్మలు చేయని వ్యక్తి దుఆ చేయక అల్లాహ్ తఆలాను పరీక్షించుననుట సత్యము. అందుకే దుఆ చేసే ముందు తమ సర్వ శక్తులను వినియోగించుట అనివార్యము. ఈ దుఆ అర్థము ఇదే. మానవుడు మొదట తన విశ్వాసము, కర్మలను పరిశీలించుట అనివార్యము. ఎందుకనగా సంస్కరణ సాధనాల ద్వారా అగుట అల్లాహ్ తఆలా సాంప్రదాయము. సంస్కరణకు కారణమగు ఏదేని ఒక సాధనమును అతడు ఏర్పాటు చేయును. దుఆ చేసినప్పుడు సాధనముల అవసరమేమిటని అనే వారు ఇచట కాస్త గమనించవలెను. వారు అవివేకులు. దుఆ స్వయముగా ఒక సాధనము, అది ఇతర సాధనములను ఏర్పాటు చేయునని ఆలోచించవలెను. **ఇయ్యాక నస్తయీన్** కంటే ముందు **ఇయ్యాక నాబుదు** యుండుట ఈ విషయమును ప్రత్యేకముగా విశదీకరించును. సాధనములను ఏర్పాటు చేయుట దైవ పద్ధతిగా మనము చూచున్నాము. దాహమును తీర్చుటకు నీరు, ఆకలిని తీర్చుటకు భోజనమును ఏర్పాటచు చేయును, కాని సాధనముల ద్వారా అని గమనించగలరు. ఈ సాధనముల పరంపర ఇలాగే కొనసాగును. సాధనములను తప్పక ఏర్పాటు చేయును. ఎందుకనగా దేవునికి ఈ రెండు నామములు గలవు. **అజీజున్ హకీమా** ప్రతి పనిని చేయుట అజీజ్ కాగా, ప్రతి పనిని ఏదేని వివేకము, సందర్భము ప్రకారము చేయుట హకీమ్ అనబడును. మొక్కలు, వృక్షములలో రక రకాల ప్రత్యేకతలను పెట్టెను. తర్బుద్‌ను (ఒక రకమైన ఔషధము) చూడుము! విరేచనాలను అది ఒకటి రెండు తులాల వరకు తీసుకొచ్చును. అలాగే సక్మోనియా. (ఒక రకమైన ఔషధము) ఏమి లేకుండానే విరేచనం అగుట, నీరు లేకుండానే దాహం తీర్చు శక్తి అల్లాహ్ తఆలాకు గలదు. కాని ప్రకృతి విశిష్టతల విద్య తెలుపుట కూడ అనివార్యమై యుండెను. ఎందుకనగా దైవ నిర్ణయ విచిత్రములు తెలిసిన కొద్ది మానవుడు అల్లాహ్ తఆలా లక్షణములను తెలుసుకొని సామీప్యము పొందు అర్హత సాధించును.

వారిట్లనిరి. అడుగుట మానవుని పని. ఆమోదించుట దేవుని కార్యము. దీనిన నమ్మని, అర్థము చేసుకొనని వాడు అసత్యుడు. నేను ప్రస్తావించిన బాలుని ఉదాహరణ దుఆ తత్వమును మంచిగా పరిష్కరించును. రహ్మానియ్యత్, రహీమియ్యత్ రెండు కాదు. ఒక దానిని విడిచి రెండవ దానిని పొందగోరిన వ్యక్తికి అది లభించదు. రహీమియ్యత్ ద్వారా లబ్ది పొందు సామర్థ్యము మనలో పుట్టించుటను రహ్మానియ్యత్ ఆశించును. ఇలా చేయని వ్యక్తి వరముల పట్ల కృతఘ్నుడు. **ఇయ్యాక నాబుదు** అర్థమమేనగా నీవు ప్రసాధించిన బాహ్య వసతులు, సాధనముల ద్వారా మేము నిన్నే ఆరాధింతుము. ద్రవములు, అవయవములతో కూడిన ఈ నాలుకను చూడుము. ఇలా లేనిచో మనము మాట్లాడలేము. హృదయ భావాలను సైతం ప్రస్తావించ గల నాలుక దుఆ కొరకు బహుకరించెను. నాలుకతో దుఆ వంటి పని తీసుకోనిచో ఇది మన దురదృష్టమగును. అనేక వ్యాధులు గలవు. అవి నాలుకకు వచ్చినచో ఒక్కసారి  నాలుక తన పని చేయుట వీడును. చెవుల ఆకారములో తేడా వచ్చినచో ఏమియును వినిపించదు. ఇదే పరిస్థితి హృదయముది. అందులో బాధాతప్త స్థితి, ఆలోచించు శక్తులు పెట్టబడెను. వ్యాధి సోకినచో దాదాపు అన్ని వృధా అగును. పిచ్చి వారి శక్తులు ఎలా నిరుపయోగమగునో చూడగలరు. ఈ దైవ

వరములకు కృతజ్ఞత తెలుపుట మన కర్తవ్యము కాదా? అల్లాహ్ తఆలా తన గొప్ప అనుగ్రహముతో మనకందించిన ఈ శక్తులను వీడినచో మనము కృతఘ్నులగుదుము. తమ శక్తి, యుక్తులను వీడి దుఆ చేసినచో దుఆ ఎలాంటి ప్రయోజనము కలిగించదు. ఎందుకనగా మనము మొదటి అనుగ్రహముతో పని తీసుకోనప్పుడు రెండవ దానిని ఎలా, ఎప్పుడు మనము లాభదాయకముగా చేసుకోగలము.

దుఆ ఎటువంటి ఆనందకర స్థితి అనగా ఏ పదములలో, నేనీ ఆనందము, సంతోషమును ప్రపంచానికి తెలుపాలోనని విచారించుచున్నాను. ఇది రుచి చూచినప్పుడే తెలియును. సంక్షిప్తముగా దుఆ నియమములో అనివార్యమైన మొదటి విషయము ఏమనగా సత్కర్మలు, నమ్మకము ఏర్పరచుకొనుము. ఎందుకనగా తన నమ్మకములను సరిదిద్దని, సత్కర్మలు చేయని వ్యక్తి దుఆ చేసినప్పుడు అల్లాహ్ తఆలాను పరీక్షించును.

అల్లాహ్ తఆలా నిజమైన ప్రేమను పొందుటకు మానవుడు ఎలా యుండవలెను. తద్వారా అల్లాహ్ తఆలా దుఆలను వినును, తన సామీప్యమును వ్యక్తపరచును అను విషయమును తెలుపుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

అల్లాహ్ తఆలాతో ప్రేమ, వినమ్రత కలిగియుండుటయే నిబంధన. అల్లాహ్ తఆలా ప్రేమ మానవుని నీచ జీవితమును దహనం చేసి అతన్ని ఒక నూతన, పరిశుభ్రమైన వ్యక్తిగా చేయును. గతములో చూడనిది అతడప్పుడు చూడును. గతములో విననిది అతడప్పుడు వినును. మానవుని కొరకు అల్లాహ్ తఆలా తన శుభము, అనుగ్రహముతో సిద్ధము చేసిన దానిని పొందుటకు, దానితో లబ్ధి పొందుటకు శక్తి సామర్థ్యములను కూడ ప్రసాధించెను. వాటితో మనము పని తీసుకోనప్పుడు, అల్లాహ్ తఆలా వైపు అడుగు వేయనిచో ఎంత అలసత్వము, సోమరితనము, కృతఘ్నత అగును.

అల్లాహ్ తఆలా విజ్ఞానమును పొందుటకు గల మార్గములేమిటో తెలుపుచు వారిట్లనిరి. మానవుడు బలహీన సృష్టి خُلِقَ الْاِنْسَانُ ضَعِيْفًا అనుట సత్యము. అతడు అల్లాహ్ తఆలా అనుగ్రహము, దయ లేనిదే అతడేమియును చేయలేడు. అనుగ్రహము లేనిచో మానవుడు ఏమియును చేయలేడు. అతని ఉనికి, సంరక్షణ, జీవించు వసతులన్నియు అల్లాహ్ తఆలా అనుగ్రహముపై ఆధార పడియున్నవి. తన తెలివి, తేటలు, ధనము, ఆస్తిపై గర్వపడే వ్యక్తి అవివేకి. ఎందుకనగా ఇదంతయు అల్లాహ్ తఆలా అనుగ్రహమే. అతడెక్కడి నుండి తెచ్చినాడు ? తన బలహీనత, లోపమును పూర్తిగా గుర్తించుట, భావించుట దుఆ కొరకు తప్పని సరి. తన బలహీనతపై ఆలోచించిన కొద్ది అల్లాహ్ తఆలా అవసరమును తన కొరకు గుర్తించును. ఈ రకంగా దుఆ కొరకు అతనిలో ఒక ఉద్రేకము ఏర్పడును. మానవుడు ఆపదలో పడినప్పుడు, దుఃఖము లేదా బాధ కలిగినప్పుడు చాలా గట్టిగా పిలుచును, అరువును, ఇతరునితో సహాయము కోరును. ఇలాగే అతడు తన బలహీనతలు, లోపములను గమనించినచో తనకు తాను అనుక్షణం అల్లాహ్ తఆలా సహాయము అవసరమని భావించును. అప్పుడు అతని ఆత్మ పూర్తి ఉద్రేకము, బాధతో అల్లాహ్ తఆలా ఆస్థానములో పడి అరువును, ఓ సంరక్షకుడా ! ఓ సంరక్షకుడా ! అని పిలుచును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. అన్నిటికంటే ముఖ్యమైనది తన ధర్మమును రక్షించుకొనుటకు దుఆ చేయుట. మానవుడు దీనిని చేసినచో అల్లాహ్ తఆలా సామీప్య ద్వారములు వాటంతట అవే తెరుచుకొనును. అల్లాహ్ తఆలా తన సామీప్యము, దుఆ ఆమోదము కొరకు తెలిపిన విషయములలో అన్నిటి కంటే గొప్పది నమాజ్ స్థితి అని తెలిపెను. దీని గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

నమాజ్ అసలు మూలము, ఉద్దేశము దుఆయే. దుఆ చేయుట అల్లాహ్ తఆలా నిర్ణయమునకు అనుకూలమైనది. మనము సాధారణముగా చూచినచో బాలుడు అరిచి, ఏడ్చినప్పుడు కలత వ్యక్తపరచినప్పుడు తల్లి ఎంతో వ్యాకులత చెంది స్థన్యమిచ్చును. దైవము దాసునిలో కూడ ఇటువంటిదే ఒక సంబంధము గలదు.

దీనిని ప్రతి వ్యక్తి అర్థము చేసుకోలేడు. మానవుడు అల్లాహ్ తఆలా ఆస్థానములో పడినప్పుడు అతి వినయము, వినమ్రతతో అతని ముందు తన స్థితులను ప్రవేశపెట్టినప్పుడు అతనితో తన అవసరాలను యాచించినప్పుడు దైవ కరుణ ఉద్రేకించును. అప్పుడు ఇటువంటి వ్యక్తి కరుణించబడును. అల్లాహ్ తఆలా అనుగ్రహము, శుభ పాలు కూడ ఒక రోధనను ఆశించును. అల్లాహ్ తఆలా అనుగ్రహము, శుభ పాలు త్రాగదలచినచో అతని దయానుగ్రహములతో లబ్ధి పొందగోరినచో ఇందుకు వినయ, విధేయతలు, రోధించుట అవసరముండును. అందుకే రోధించే కనులను ప్రవేశపెట్టవలెను.

అల్లాహ్ తఆలా కృపానుసారము రమజాన్‌లో అధికులకు మస్జిద్ వైపు శ్రద్ధ యున్నది, సామూహిక నమాజ్ చదివే వైపు కూడ శ్రద్ధ గలదు. దీనికి తోడు నవాఫిల్ సలుపే వైపు కూడ శ్రద్ధ యుండవలెను. ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యతనిచ్చు, దైవ సామీప్యము పొందుటకు గల దుఆలను ప్రాధాన్యతతో చేయవలెను. మొదటి దుఆలు ఆవే. ఇతర దుఆలు ప్రాపంచికమైనవి, వాటిని తరువాత చేయవలెను. అప్పుడు మన ప్రాపంచిక అవసరాల దుఆలను అల్లాహ్ తఆలా స్వయముగా పూర్తి చేయును.

ఇప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక దుఆను ప్రవేశపెట్టుచున్నాను. అల్లాహ్ తఆలా సామీప్యము పొందుటకు దీనిని ఈ రోజులలో మనము ప్రత్యేకంగా చేయవలెను. అల్లాహ్ తఆలా ఆస్థానములో వారీ దుఆ చేసిరి.

ఓ ప్రపంచ సంరక్షకుడా నేను నీ ఉపకారములకు కృతజ్ఞతలు తెలుపలేను. నీవు అతి దయామయుడవు, దానకర్తవు. నీ అనన్య ఉపకారములు నాపై గలవు. నేను నాశనము కాకుండా యుండుటకు నా పాపములను క్షమించుము. నాకు జీవితము లభించుటకు తన ప్రత్యేక ప్రేమను నా హృదయములో ఏర్పరచుము. నన్ను క్షమించుము. నీవు ప్రసన్నమగు కర్మలు నాతో చేయించుము. నీవు దానకర్తవు అయినందుననే నీ కోపము నాపై పడకూడదని నేను నీ ఆశ్రయమును వేడుకొంటున్నాను. ప్రతి శుభము, అనుగ్రహము నీ చేతిలోనే యున్నందున కరుణించుము, ఇహ, పరలోక ఆపదల నుండి నన్ను రక్షించుము. ఆమీన్ సుమ్మ ఆమీన్.

మనము దుఆ వాస్తవమును అర్థము చేసుకొనువారమగుగాక! అల్లాహ్ తఆలాపై గట్టి నమ్మకము గల వారిలో ఈ రమజాన్ మనలను చేర్చుగాక! అనంతరం శాశ్వతముగా దీనిపై నిలుచుదుము గాక! అనగ వారు అతని ఆదేశములను విని, ఆచరింతురు. తమ ప్రతి మాటపై అల్లాహ్ తఆలా ప్రీతికి ప్రాధాన్యతనిత్తురు. మన కర్మలు పూర్తిగా అల్లాహ్ తఆలా ఇష్టము ప్రకారముండుగాక! మన విశ్వాసములో గతము కంటే మించి దృఢత్వము ఏర్పడుగాక! మాలో అల్లాహ్ తఆలా నిజమైన ప్రేమ ఏర్పడుగాక! అల్లాహ్ తఆలా మమ్ములను ఇహ, పరలోక ఆపదల నుండి కూడ రక్షించుగాక! (ఆమీన్)

BOOK POST (PRINTED MATTER)

To,

.....................................................................

.....................................................................

.....................................................................